# ప్రశ్నావళి

నా పేరు చందు మాది మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక చిన్న గ్రామము. అది అర్కపల్లి. నేను పదవ తరగతి వరకు A.P.R.S కోడంగల్‌లో చదువుకున్నాను. నాకు పదవ తరగతిలో 600కు 557 మార్కులు వచ్చాయి. నాకు పదవతరగతి తరువాత చదవాలనే ఆశ ఉండింది. ఎందుకంటే మా అమ్మనాన్నలు పేదవారు. కాలేజ్ ఫీజులు వారు కట్టలేరు. అలాంటి సమయములో నాకు అదృష్టం కొద్ది, ఈ ఫౌండేషన్‌లో స్థానం లభించింది. నేను 17-05-2008న ఈ ఫౌండేషన్‌లో చేరాను. నాది పదవతరగతి వరకు తెలుగు మీడియం, ఇంటర్మీడియట్‌లో ఇంగ్లీష్ మీడియం అంటే, మొదట భయమనిపించింది కాని మాకు మొదట స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెప్పించారు. అందువలన నాకు ఇంగ్లీష్ అంటే కొంచెం భయం పోయింది. నాకు M.P.C కంటే Bipc అంటేనే ఇష్టం కాని మా బాబాయ్ Bipc తీసుకుంటే చాలా కష్టపడాలని, ఆ కష్టం నువ్వు పడలేవని చెప్పాడు. మొదట I.I.T గురించి నాకు ఏమీ తెలియదు. అందరు చేరుతున్నారు కాబట్టి నేను చేరిపోయాను. తరువాత తెలిసింది I.I.T అంటే ఒక లెవల్‌లో ఉంటుందని.

కాలేజ్‌లో చేరిన మొదటి రెండు నెలలు చాలా కష్టంగా అనిపించింది ఎందుకంటే సార్ వాళ్ళు చాలా వేగముతో పాఠాలు చెప్పుకుంటూ పోయేవారు. అవి నాకు అర్థమయ్యేవి కావు. అలాగే సార్ వాళ్ళు అప్పుడప్పుడు అవి బయటికి

పంపించేవారు అందువలన చదవటానికి సమయం అంతగా 2
సరిపోయేదికాదు ఎందుకంటే ఆది కాలేజ్ మొదలైన రోజులు అడ్వర్టైజింగ్ వల్ల హైదరాబాద్ లో నాకు తెలియని కొన్ని ప్రదేశాల గురించి తెలిసింది.

నేను మా స్కూల్లో మరి ఎక్కువ అయితే రాత్రి 9 గంటల వరకు చదివేవాడిని కాని ఇక్కడకు వచ్చిన తరువాత 10.30 వరకు చదివి మళ్ళీ ఉదయం 4 గంటలకు లేచి చదవటం అలవాటు అయింది.

నేను స్కూల్లో మూగగా ఉండేవాడిని కాని ఇక్కడకు వచ్చిన తరువాత అందరితో కలిసిపోయాను. నేను ఇంటి దగ్గర కొన్ని పనులు చేసేవాడిని. ఇక్కడ వచ్చి అన్ని పనులు ఎలా చేయాలో నేర్చుకున్నాను.

నాకు పదవ తరగతి పోల్చుకుంటే ఇంటర్మీడియట్ లో మార్కులు తగ్గాయి.

చక్రధర్ సార్ 'బ్రెయిన్ స్టార్మ్ ప్రోగ్రామ్' పెట్టమని సలహా ఇచ్చారు. దీని వల్ల నాకు నలుగురిలో ఎలా వాదించాలో తెలిసింది. ఇంగ్లీష్ అంటే కొంచెం భయం పోయింది.

క్రమశిక్షణతో ఉండకపోతే జగన్ సార్ కు చాలా కోపం వస్తుంది. కాబట్టి నేను చాలా వరకు క్రమశిక్షణతో ఉండటానికి ప్రయత్నించాను. క్రమశిక్షణ తప్పితే ఫైన్ వసూలు చేయుడం బాగానే ఉన్నా, మరి 250 రూపాయలు అంటే కట్టడం కష్టం కదా!

నిజానికి ఈ ఫౌండేషన్ విలువ ఏమిటో నేను వరంగల్ వెళ్ళినప్పుడు కొద్దిగా తెలిసింది.

దీని విలువ ఇప్పుడు తెలియకున్నా భవిష్యత్తులో తప్పకుండా తెలుస్తుందని ఆ నాకు అనిపిస్తుంది.

ముసి ముసి నవ్వుల్తో
ముద్దుగా పలకరిస్తూ
ఎన్నో సువర్ణావకాశాలు
అందించిన కల్పవల్లి
ఈ ఫౌండేషన్

దీనికి చిరకాలం ఋణపడి ఉంటాను.

ఇట్లు

J. చందు

2008-2010